తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 153 గురువారం 4 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5


# కాంగ్రెస్‌లో అధికారికంగా చేరిన కెకె

## - కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే





న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు జూలై3: ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి ఇదివరకే గుడ్‌బై చెప్పిన రాజ్యసభ ఎంపీ కే కేశవరావు బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కేశవరావుని ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ, , పార్టీ సీనియర్ కేసీ వేణుగోపాల్, మధు యాష్కీ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ఫోన్ చేశారని, పార్టీలోకి రావాలని కోరారని కే.కేశవ రావు తెలిపారు. ప్రియాంక గాంధీ కోరడంతో పార్టీలోకి వచ్చేందుకు సరేనని చెప్పినట్టు కేకే పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరాలని ఈ ఏడాది మార్చి నెలలోనే నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కూడా అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్టీని

2లో

### ఓటమితో

# దిష్టి తీసినట్లు అయ్యింది

- జిమ్మిక్కులతో ప్రజలను క్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేసామన్న బాధలో ప్రజలు
- భారాసను తిరిగి గెలిపించాలన్న కోరుకుంటున్న తెలంగాణ
- త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి
- పలు జిల్లాల నేతల సమావేశంలో కెసిఆర్



గజ్వేల్,జూలై3తెలంగాణ ముచ్చట్లు : భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాధలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం

2లో

### ఇరు రాష్ట్రాల

# ముఖ్యమంత్రుల చర్చలు

## - ఏర్పాట్లను పరిశీలించిన భట్టి



హైదరాబాద్,జూలై3 తెలంగాణ ముచ్చట్లు : విభజన సమస్యలపై ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంల మధ్య భేటీ జరుగనుండడంతో ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లో ప్రజాభవన్ లో భేటీ కానున్న నేపథ్యంలో సమావేశ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. సిఎస్ శాంతి కుమారి, ఇతర అధికారులతో కలసి ఆయన

2లో

# సిరిసిల్లలో పల్లె యాదగిరి ఆత్మహత్య

## నేత కార్మికుడిది ప్రభుత్వ హత్య అన్న కెటిఆర్



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లనే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్ధాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేం దుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు

2లో

### సీబీఐ, ఈడీ కేసులపై

# ఇక రోజువారీ విచారణ

- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు
- కేసు మూడు వారాలకు వాయిదా



హైదరాబాద్,జూలై 3 తెలంగాణ ముచ్చట్లు : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయనపై నమోదైన సీబీఐ, ఈడీ కేసుల విచారణలను రోజువారీగా చెపట్టాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను రోజువారీ విచారణ చేపట్టి తేల్చేసేలా హైదరాబాద్ సీబీఐ కోర్టుకు ఆదేశాలివ్వాలంటూ హరిరామజోగయ్య తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిల్ దాఖలు చేశారు.. సీబీఐ, ఈడీ కేసులు లేని నేతను ఎన్నుకోవాలని ప్రజలు అనుకుంటున్నారని.. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న

2లో

# మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

## వనమహోత్సవంలో మంత్రులు కొండా సురేఖ,పొంగులేటి



ఖమ్మం,జూలై3 తెలంగాణ ముచ్చట్లు : కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ..

2లో

# రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

- పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు
- మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి
- దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు

మెదక్,జూలై3 తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగమీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## పార్లమెంట్ ప్రతిష్ఠను దిజార్చరాదు !

లోక్‌సభలో విపక్షాల బలం పెరగడంతో సమస్యలపై చర్చకు అవకాశం వచ్చింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై చర్చ చేయడానికి కార్యాచరణతో ముందుకు రావాలి. బలమైన విపక్షంగా కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వణుకు పుట్టించేలా పనిచేయాలి. అంతేగానీ హిందువులను నిందించడం లేదా, గోలచేయడం ద్వారా ప్రజల సమస్యలను ప్రస్తావించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లో పనితీరు ముఖ్యం. అయితే అందుకు భిన్నంగా విపక్ష నేతలు వ్యవహరిస్తూ.. పార్లమెంట్‌ను అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. పద్దతులు, సంప్రదాయాలు కొనసాగించాల్సిన విపక్షం అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం కాక మరోటి కాదు. విపక్షనేత రాహుల్ హిందువులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు దారుణం. ఈ దేశం ఎంతగా గాయపడ్డదో..ఎంతగా చితికి పోయిందో చరిత్ర చదివి తెలుసు కోవాలి. ప్రధాని అన్నట్లుగా రాహుల్ నిజంగానే పిల్ల చేష్టలు చేస్తున్నారు. ఆయనకు హుందాతనం లేకుండా పోయింది. హిందువులను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన తీరు దుర్మార్గం. హిందువుల ఉగ్రవాదులు అయితే ఈ దేశంలో దాడులు జరిగేవి కావు. ముస్లింలు, కుషాణులు, బ్రిటిషర్లు, ఫ్రెంచ్, డచ్ వారు ఇక్కడకు వచ్చే ధైర్యం చేసేవారు కాదు. భారతీయులు శాంతికాముకులు కనుకనే వీరంతా దాదాపు 15,16 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఆలయాలను ధ్వంసం చేసినా, మతమార్పిడులు చేసినా, మానభంగాలు చేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, నలందా లాంటి విశ్వవిద్యాలయాలను తగులబెట్టినా సహించారు. దేశాన్ని ముక్కలు చేసినా సహించారు. ఇవన్నీ చరిత్ర. కాల్పనికం కాదు. వీటిని రాహుల్ చదివి అర్థం చేసుకోవాలి. కుటుంబ పరంగా అందలం దక్కించుకున్న రాహుల్ భారతీయులు గురించి తెలుసుకోవాలి. పార్లమెంటులో ఏదేని అంశంపైనా చర్చకు ఓ పద్దతి, నిబంధనలు ఉంటాయి. వాటిని గుర్తించి చర్చ చేయించేలా, ప్రభుత్వాన్ని నిలదీయాలి. కానీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో చేపల మార్కెట్లో లాగా నినాదాలు చేయడం, అల్లరి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రధాని ప్రసంగం వినడం ఇష్టం లేకపోతే పార్లమెంటును వీడాలి. అంతేగానీ గోలచేయడం దారుణం. చివరకు పెద్దల సభలో కూడా గోలచేసిన తీరు క్షంతవ్యం కాదు. లోక్‌సభలో గంటల పాటు గోల చేస్తున్నా..వారిని రాహుల్ వారించక పోవడం రాహుల్ పిల్లచేష్టలకు పరాకాష్టగా చూడాలి. ప్రధాని, మంత్రుల, విపక్ష సభ్యులు అంతా కూడా పార్లమెంటులో చిత్తశుద్దితో పనిచేయాలి. సమస్యలను పరిష్కరించకున్నా ఫర్వాలేదు. కానీ వాటిపై చర్చకు ఆస్కారం ఇవ్వాలి. దేశంలో ఉన్న సమస్యలు కనీసం ప్రజలకైనా తెలియాలి. ప్రజలు ఏయే సమస్యలు ఎలా ఎదుర్కొంటున్నారో పార్లమెంటులో చర్చ ద్వారా దేశ ప్రజలు గుర్తించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అనేకం జరుగుతన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ఇవన్నీ ప్రస్తావించాల్సి ఉండేది. నీట్‌పైనా ప్రస్తావించారు. వీటికి ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో నిలదీసే అవకాశం కూడా ఉంది. కానీ విపక్షం అలా చేయకుండా గోలతో పార్లమెంటును మార్కెట్‌కన్నా అధ్వాన్నంగా చేశారు. స్కూళ్లో పిల్లలు అల్లరి చేస్తే టీచర్లు దండస్తారు. ఇక్కడ వీరిని ఎవరు దండించాలి. ఇలాంటి వారు పార్లమెంట్ సభ్యులగా అర్హులా అన్నది తేల్చాలి. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోక పోవడంపై మార్పు కానరావడం లేదు. పార్లమెంట్ అంటే మోడీ లేదా విపక్ష పార్టీలకో సంధించిన వ్యవహారం కాదు. ఇది దేశ ప్రజల ఆస్తి. వీరు సమస్యలను చర్చించి పరిస్కరించాలని ప్రజలు ఎన్నుకుని పంపారు. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. వాటిపైన చర్చచేయాలి. ఎవరు బాధ్యులో ఎవరు బాధ్యులు కాదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఐటి,ఇడి దాడుల పైనా చర్చించాలి. అక్రమా లను నిలదీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే రాష్ట్రాలకు నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బులపైనా జవాబుదారీ తనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో సిఎంలు ప్రకటించాలి. నిధులపై చర్చ చేయాలి. ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగితే వాటిపైనా చర్చించాలి. ప్రజలను మోసం చేస్తూ ఎంతకాలం ఇలా పరస్పర విమర్శలు చేసుకోవడం తగదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. ఎంపిలు కూడా చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో అనేకానేక అంశాలను ప్రస్తావించారు.

## గంగపట్నం చెరువులో వ్యక్తి మృతి

**ఇందుకూరుపేట తెలంగాణ ముచ్చట్లు :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలోని చెరువులో, చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నీళ్లలో ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు , పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన వ్యక్తి గంగపట్నం గ్రామానికి చెందిన బొప్పిడి శూలమయ్యగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అనేక స్వచ్ఛంద పనుల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు భాగం అవుతున్నారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.

## సిరిసిల్లలో పల్లె యాదగిరి ఆత్మహత్య

చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

## ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు

ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే చర్చించాల్సిన అంశాలపై నివేదికను సిఎస్ సిద్ధం చేశారు. భట్టితోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ విభాగాల అధికారులు ప్రజా భవన్ ను సందర్శించారు. సజావుగా ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులకు ఆయన సూచనలు చేశారు. సమన్వయంతో సమావేశానికి తగు ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ప్రోటోకాల్ విభాగం డైరెక్టర్ వెంకట రావు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

నిర్వహించారు. ఈకార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతు న్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభం గాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రోలడెక్కారు.

## సీబీఐ, ఈడీ కేసులపై ఇక రోజువారీ విచారణ

ఈ కేసుల్లో నిందితుడైన జగన్ వరుస పిటిషన్లు వేసి విచారణలో జాప్యం చేస్తున్నారన్నారు. ఈ పిటిషన్ ను ఎన్నికలకు ముందే దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు.. జగన్ కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఈ క్రమంలో మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ కేసులపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ కోర్టులో ఉన్న జగన్ కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది కోర్టులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. తదుపరి విచారణను హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే జగన్ కేసుల విచారణ వేగంగా సాగడం లేదని ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని మాజీ ఎంపీ, ప్రస్తుత ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎందుకు ఆలస్యమవుతోందని సుప్రీంకోర్టు సీబీఐని ప్రశ్నించింది. నిందితులు వరుసగా వివిధ రకాల పిటిషన్లు వేయడం వల్లనే ఆలస్యం అవుతుందని సీబీఐ తెలిపింది. లోయర్ కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని సీబీఐ తరపు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఇంతకాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అన్నా పరిష్కరించారా అని సుప్రీంకోర్టు ధర్మాసనం అప్పట్లో ప్రశ్నించింది. జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని పేర్కొంటూ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఈడీలు మొత్తం 20 చార్జిషీట్‌లు దాఖలు చేశాయి. ఈ కేసులపై సీబీఐ కోర్టులో గత 12 ఏళ్లుగా విచారణ కొనసాగుతూనే ఉంది. ఆయా చార్జిషీట్ల నుంచి తమను తప్పించాలని కోరుతూ జగన్, విజయసాయిరెడ్డి సహా ఇతర నిందితులు దాఖలు చేసిన 130 డిశ్చార్జి పిటిషన్‌లపై తీర్పు వెల్లడి కాలేదు. తీర్పు చెప్పాల్సిన రోజున జడ్జి బదిలీ అయ్యారు. ఈ కారణంగా మళ్లీ మొదటి నుంచి కేసులను తాజా సీబీఐ కోర్టు జడ్జి వింటున్నారు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో బదిలీ కావడంతో ఆయన కేసులను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. కొత్త జడ్జి మళ్లీ ఈ కేసులను మొదటి నుంచి వినాల్సిన అవసరం ఏర్పడింది. కేవలం డిశ్చారి పిటిషన్‌లకే దశాబ్దకాలం పడితే.. ప్రధాన కేసులు ఎప్పుడు విచారణకు వస్తాయి? ఎప్పుడు శిక్షలు పడతాయి? అన్న అనుమానాలు పిటిషనర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించడంతో డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వేగంగా సాగే అవకాశం ఉంది. ఆ తర్వాత చార్జిషీట్లపై ట్రయల్ ప్రారంభమవుతుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

## కాంగ్రెస్‌లో అధికారికంగా చేరిన కెకె

వీడుతున్నట్టు కేకే చెప్పారు.. ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. 'మీ కుటుంబానికి పార్టీ ఏం తక్కువ చేసింది' అని కేసీఆర్ అడిగినట్టు కథనాలు వెలువడ్డాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు కె కేశవ రావు ప్రకటించిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటాను. కాంగ్రెస్ తనకు సొంత ఇల్లులాంటిదని, తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారు. నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతున్నాను. 53 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశాను. బీఆర్ఎస్‌లో నేను పని చేసింది కేవలం పదేళ్లే' అని అప్పట్లో కేకే అన్నారు. కాగా కేకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే ఆయన కుమార్తె విజయలక్ష్మి కూడా హస్తం పార్టీలో చేరారు. ఆయన కేకే కొడుకు మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పారు.

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది


చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనీ కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- మొక్కలను నాటడంతోపాటు వాటిని పరిరక్షించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే






భద్రాద్రి,తెలంగాణ ముచ్చట్లు : భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆధునిక పోకడలతో వాతావరణాన్ని కలుషితం చేస్తే భావితరాలు క్షమించబోవని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని కార్తికవనంలో 75వ వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం వల్ల ఉపద్రవాలు సంభవిస్తున్నాయని, అకాల వర్షాలు, సునామీలు, అధిక ఎండలు వంటివి వాతావరణం కలుషితమవడం వల్లనేనన్నారు. అడవులను పరిరక్షించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పోడు వ్యవసానం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ప్రజలు కొత్త పోడు వ్యవసాయం వైపు వెళ్లోద్దని, అడవులను పరిరక్షించే విషయంలో అటవీశాఖ అధికారులకు సహకరించాలని సూచించారు. అనంతరం కార్తీక వనంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు వాటిని పరిరక్షించి భవిష్యత్ ముప్పునుంచి ప్రపంచాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీఎఫ్వోలు కృష్ణ గౌడ్, యు కోటేశ్వరరావు, ఎస్ సురేష్, ఎఫ్ఆర్వో సురేష్, ఉమా, అటవీ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్. పి రోహిత్ రాజ్ ను కలిసిన ప్రాణాధార ట్రస్ట్ అధ్యక్షులు ఈ. సంతోష్



భద్రాద్రి,తెలంగాణ ముచ్చట్లు : ప్రపంచ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ.సంతోష్ (జిమ్ సంతోష్) జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను ఆయన కార్యాలయంలో కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణులైన పాములు భాగమేనని వాటి గురించి అవగాహన అవసరమని అందుకు కృషి చేస్తున్న ప్రాణధార ట్రస్ట్ సంతోష్ ను ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

# ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే ప్రమాదకరం

## -లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే అత్యంత ప్రమాదకరమని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యులు బొలికొండ శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్, ఫిమేల్ యోగ క్లబ్ లతో కలిసి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో ప్లాస్టిక్ వాడకం అత్యంత హానికరమైనదని అన్నారు. ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మట్టిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ వాడకం వలన మనంతట మనమే మన ప్రాణాలకే ముప్పు కలిగించుకుంటున్నామన్నారు ప్రజలు బజారుకు వచ్చినప్పుడు ఇంటి నుండి గుడ్డ సంచులు తెచ్చుకోవాలన్నారు ప్లాస్టిక్ ను వాడటం నిషేధం విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం వారు కాటన్ చేతి సంచులను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఏ గోవిందరావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీదేవి, యోగా పరివార్ అధ్యక్షులు శ్రీలతారెడ్డి, కార్యదర్శి ప్రతిమ, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ డిపిసి రావు, కార్యదర్శి ఖాదర్ బాబు, సభ్యులు రమేష్, పుల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎఇఇ సివిల్ ఉద్యోగుల జాబితా విడుదల చేయండి

## టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డికి కెటిఆర్ ఫోన్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేశారు. ఏఈఈ సివిల్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ఎంపిక జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో ఏఈఈ (సివిల్) రాసిన అభ్యర్థులు కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నోటిఫై చేసిన 1180 పోస్టులకు పరీక్షలు జరిగాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరీక్షకు సంబంధించిన ఎంపిక జాబితాను పెండింగ్‌లో పెట్టింది. ఇదే విషయాన్ని అభ్యర్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేటీఆర్.. విషయానికి సంబంధించి టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డితో మాట్లాడారు. సెలక్షన్ జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. ఈ విషయమై కేటీఆర్ ఒక పత్రికా ప్రకటన కూడా విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్వహించిన ఏఈఈ (సివిల్) పరీక్షకు సంబంధించి 1180 పోస్టులకు ఎంపిక జాబితాను ప్రకటించటంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తుది జాబితాను విడుదల చేయటం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే జాబితా ప్రకటించాలని కేటీఆర్ కోరారు.

# చర్లపల్లి నుంచి 213 మంది ఖైదీల విడుదల

- సత్ప్రవర్తన కారణంగా విడుదల చేస్తూ ప్రకటన
- బంధువుల రాకతో సందడిగా జైలు ప్రాంగణం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : చర్లపల్లి జైలు నుంచి మొత్తం 213 మంది ఖైదీలు విడుదలయ్యారు. ఖైదీల కోసం వచ్చిన కుటుంబసభ్యులతో జైలు ఆవరణలో కోలాహలం నెలకొంది. జైల్లో సత్ప్రవర్తన కనబర్చిన ఖైదీలను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఖైదీలను చర్లపల్లికి తీసుకొచ్చి విడుదలచేశారు. ఖైదీల విడుదలకు సంబంధించి హోంశాఖ కార్యదర్శి ఇటీవల జీవో నెంబర్ 37 జారీ చేశారు. విడుదలైన ఖైదీల్లో జీవిత ఖైదీలతోపాటు ఇతర శిక్షలు పడిన ఖైదీలు కూడా ఉన్నారు. చాలారోజుల తర్వాత ఖైదీలు బయటికి రావడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. జైళ్ల శాఖ అత్యున్నత స్థాయి కమిటీ మొత్తం 231 మంది ఖైదీల విడుదలకు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో 213 మంది ఖైదీల విడుదలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదముద్ర వేశారు. 213 మంది ఖైదీలను విడుదల చేస్తున్నట్లు జైళ్ల శాఖ డీజీ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. వివిధ జిల్లాల నుంచి ఖైదీలను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తీసుకువచ్చి, అక్కడ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వృత్తినైపుణ్య శిక్షణ కూడా ఇచ్చారు. అధికారిక పక్రియ అంతా పూర్తిచేసి ఇవాళ విడుదల చేశారు. అయితే ఖైదీలను షరతులతో విడుదల చేశారు. ఈ షరతుల ప్రకారం.. ప్రతి ఖైదీ బయటకు వెళ్ళిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని, లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది.



# ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

## - చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ పరిశీలించిన కలెక్టర్

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా బుధవారం చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహశీలుదార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్ ఫణి కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




# యూపి ఘటనకు బీజేపీ ప్రభుత్వానిదే బాధ్యత

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో హత్రాస్ జిల్లాలో జరిగిన ఘటనకు ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ హిందూత్వం పేరుతో ప్రజలపై మూడ నమ్మకాలను పెంచి పోషిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.ప్రజలను శాస్త్రీయ ఆలోచలనవైపు నడవకుండా దేవుళ్లు, బాబాలు అంటూ ప్రజల మెదళ్లను కలుషితం చేస్తున్నారు విమర్శించారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే ఇలాంటి సంస్కృతి రోజు రోజుకు పెరిగి పోతున్నదని, అందులో బాగంగానే యూపీలో భోలే బాబా పేరుతో జరిగిన అధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట ఘటన అన్నారు. అక్కడి భక్తులకు సరైన ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా యూపీ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ ఘటన విషయంలో వైఫల్యాన్ని అంగీకరించి "హోమ్ మంత్రి" రాజీనామా చేయాలని, భోలె బాబాకి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. యూపి తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకి రూ. 50 లక్షలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అన్నారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అద్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవంలో రామతీర్థ రామలింగేశ్వరుడు

విడవలూరు తెలంగాణ ముచ్చట్లు : విడవలూరు మండలం రామతీర్థం శ్రీ కామాక్షితాయ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలలో, బుధవారం అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. విశేషఅలంకరణలో రథాన్ని అలంకరించి,గ్రామవీధులలో అధికసంఖ్యలో భక్తులుపాల్గొని ఊరేగించారు.ఆలయ అర్చకులు పేరేపి శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసులు తదితరులు స్వామి అమ్మవారిని అలంకరించి ఆగమోక్త పూజా కార్యక్రమాలు జరిపారు. గ్రామప్రజలు కార్యనిర్వహణాధికారి ,ఆలయ సిబ్బంది,ఉభయదాతలుపాల్గొన్నారు. ప్రసాద వితరణ జరిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
గురువారం 4 -07- 2024
వరంగల్


# తుర్కయంజాల్ కమిషనర్ గా కె.అమరేందర్ రెడ్డి



**తుర్కయంజాల్, తెలంగాణ ముచ్చట్లు :** తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్‌గా కె. అమరేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు. మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డి. ఈ, సత్యనారాయణ, ఏ. ఈ. మల్లికార్జున్ , శానిటేషన్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


# ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లె ప్రమాదం

### ప్లాస్టిక్ నిషేధించాలంటూ విద్యార్థుల ర్యాలీ..



**రాజేంద్రనగర్,జులై 03 :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సోలిటైర్ గ్లోబల్ స్కూల్ కాటేదాన్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అనిల్ వసంత్ తెలిపారు.బుధవారం సోలిటైర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ పాఠశాల ఆవరణ నుంచి దుర్గానగర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులు ప్లేకార్డులతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ వసంత్ మాట్లాడుతూ...ప్రజలు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు.కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు పెంచడం చాలా అవసరమన్నారు.ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు ప్రజలు అర్థం చేసుకోవాలని చెప్పారు.ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి,జంతువులకు,ఎలాంటి ముప్పు ఏర్పడుతుందో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్,విశాల్,దేవ శ్రీ,మహాదేవి,రుబీనా రీజ్వీ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పట్టణాల్లో విహరిస్తున్న మొసళ్ళు



**రత్నగిరి, మహారాష్ట్ర తెలంగాణ ముచ్చట్లు :** మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు రత్నగిరి జిల్లాలోని తీర ప్రాంతాల్లో ఉన్న చిప్లన్ పట్టణ రహదారిపై భారీ మొసలి హ్యాపీగా రోడ్ల వెంట తిరుగుతూ భయభ్రాంతులను చేసింది. జూ అధికారులు ఆ మొసలినిబంధించితరలించారు.

# కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన పాలకొయ్య తండా కుటుంబాలు

- పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేద్దాం
- పల్లెపల్లెకు మౌలిక వసతుల కల్పనకు కృషి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని





**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** పాల్వంచ పట్టణం పాలకొయ్య తండా బస్తీకి చెందిన వంద కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీలో చేరాయి. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణ పెరుగుతోందని, ప్రజలకు అనునిత్యం అందిస్తున్న ఫలితంగానే సిపిఐని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిస్కారమే అంతిమ లక్ష్యంగా పార్టీ శ్రేణులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకానికి, ఆశలకు అనుగుణంగా ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. కాగా పాలకొయ్యతండాకు చెందిన నునావత్ శంకర్, వీరాస్వామి, చంటి, సేవాలాల్, శ్రీరామ్, సుశీల, నరసింహ తదితరుల నేతృత్వంలో వంద కుటుంబాలు సిపిఐలో చేరగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, జిల్లా సమితి సభ్యులు అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, గెద్దాడు నగేష్, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, బరిగేల సంపూర్ణ, ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బైపాస్ రోడ్డు పనులు పునప్రారంభం

- వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతాం
- జంటపట్టణాల ట్రాఫిక్ సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- అధికారులతో కలిసి రోడ్డు ప్రతిపాదిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే





**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** నిలిచిపోయిన పాల్వంచ-కొత్త గూడెం బైపాస్ రోడ్డు పనులను ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్త గూడెం శాసనసభ సభ్యులు కూనం నేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని ప్యూన్ బస్తి, పాత కొత్తగూడెం శివారులోని ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాంతాలను రోడ్లు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి బుధవారం కూనంనేని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జంట పట్టణాల ట్రాఫిక్ సమస్యను గుర్తించి అప్పటి ప్రభుత్వంతో కోట్లాడి బైపాస్ రోడ్డును ప్రతిపాదించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తవుతున్న తరుణంలో ఆతర్వాత అధికారం చేపట్టి పార్టీ, ప్రజా ప్రతినిధి మోకాలడ్డటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. నిలిచిపోయిన పనులు మల్లి ప్రారంభించి వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చిరవ తీసుకుంటామన్నారు. బైపాస్ రోడ్డు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. కూనంనేని వెంట అధికారులతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీను, కూనంనేని భరత్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు బొగ్గు గనుల వేలం

- గనుల టెండర్లను అడ్డుకుంటాం
- బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు అప్పగించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- జూలై 5న కలెక్టరేట్ ముట్టడికి వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం

**భద్రాద్రి,తెలంగాణ ముచ్చట్లు :** ప్రజలకు చెందాల్సిన బొగ్గు సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్రంలోని మోడీ సర్కార్ బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు సిద్ధమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వర్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గుగనుల వేలం నిర్ణయాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఆందోళన, పోరాట కార్యక్రమాలపై బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వానికి దేశాన్ని, దేశ సంపదను రక్షించాలని ఆలోచన లేదని, కేవలం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. అధికారం రాకముందు రాష్ట్ర కాంగ్రెస్ గనుల వేలాన్ని వ్యతిరేకించి అధికారం రాగానే వేలాన్ని సమర్ధించడం సిగ్గు చేటన్నారు. తక్షణమే వేలం ప్రక్రియను ఉపసంహరించుకొని సింగరేణికి బొగ్గు బ్లాకులను అప్పటిగించి సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వేలం ప్రక్రియను నిరసిస్తూ వామపక్షాలు, వామపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ నెల 5న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికులతోపాటు అన్నివర్గాల ప్రజలు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, లిక్కి బాలరాజు, భూక్యా దస్రు, పీ.శ్రీనివాస్, బానోత్ ఉక్లా, నూనావత్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ అనంతరం కూడా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి

### డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** కార్మిక నాయకులు తమ పదవి విరమణ అనంతరం కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ డి సి ఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రమశక్తి అవార్డు గ్రహీత సంగం సుధీర్ ఇటీవల పదవీ విరమణ చేశారు. పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలో పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్ లో బుధవారం సుధీర్ సన్మాన సభ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యూనియన్ నాయకునిగా సుధీర్ విద్యుత్ కార్మిక వర్గానికి ఎనలేని సేవలు అందించారన్నారు. నిస్వార్ధంగా, నిరాడంబరంగా విద్యుత్ ఉద్యోగుల అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. ఆయన రిటైర్మెంట్ తరువాత కూడా కార్మికులకు సేవచేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్ రావు, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, గంధం నర్సింహారావు, వజ్జల రాము, గండు భరత్, శ్యామ్, బానోత్ బాలాజీ, పాకలపాటి రోశయ్య చౌదరి, నాగారం కాలనీ ఉప సర్పంచ్ ప్రసాద్, విద్యుత్ అధికారులు, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# దమ్మపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ జబ్బా ఎర్రయ్య పై సస్పెన్షన్ వేటు


## - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** దమ్మపేట మండలం నాగులపల్లి గ్రామం బండి లక్ష్మీనారాయణ రెడ్డి సన్నాఫ్ పిచ్చిరెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం నివాస ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా అట్టి ధ్రువీకరణ పత్రము జారీ చేయుటకు పదివేల రూపాయలు లంచం అడిగి ఫోన్ పే ద్వారా రెవెన్యూ ఇన్స్పెక్టర్ జబ్బా ఎర్రయ్య తీసుకున్నట్టు సదరు బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ దమ్మపేట తాసిల్దార్ తో ప్రాథమిక విచారణ చేపట్టిగా విచారణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జబ్బా ఎర్రయ్య లంచం తీసుకున్నట్లుగా నిరూపణ అయింది. దీనిపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ జబ్బా ఎర్రయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రధాన రహదారుల్లో వాహనాలు పార్కింగ్ చట్ట విరుద్ధం

## - ట్రాఫిక్ సిఐ షణ్ముఖ రావు




**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** విశాఖపట్నం జిల్లా పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజక వర్గం శ్రీహరిపురం, మల్కాపురం ప్రధాన రహదారుల్లో ఇష్టానుసారం పార్కింగ్ చేస్తున్న వాహనదారులపై మండిపడ్డారు. రహదారుల్ని అక్రమ షాపులతో మూసేసిన వారి పై మల్కాపురం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సిఐ షణ్ముఖరావు నేతృత్వంలో బుధవారం అక్రమ నిర్మాణాలు తొలగింపు ప్రక్రియ మొదలుపెట్టారు. వాహనదారులకు హెచ్చరింపులు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అప్పారావు సిబ్బంది పాల్గొని నిర్మాణాలను తొలగించారు. ప్రధాన రహదారులు పార్కింగ్లో చేయడం వల్ల ఎమర్జెన్సీ అయితే లోపల నుంచి వచ్చే వాహనాలకి ఇబ్బందులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ ఎదుటివారికి సహాయం గా ఉండాలని తప్ప అపకారిగా మారకూడదని ఆయన అన్నారు. ఈ మేరకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎంతోమంది రాకపోకలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఇకపై రాకపోకలకు ఇబ్బందులు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రధాన రహదారుల్లో కూడా వాహనాలు పార్కింగ్ నిషేధమని ఆయన తెలియజేశారు. రాకపోకలకు సునాయాసంగా ఉంటేనే ఎమర్జెన్సీ సమయాలలో వాహనాలు వచ్చి వెళ్ళడానికి ఉపయోగపడుతుందని పోలీసు వారి చర్యలకు సహకరించి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియజేశారు.

# వాలంటీర్ల వ్యవస్థ పై కసరత్తు చేస్తున్న ప్రభుత్వం..!




**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** వాలంటీర్ల వ్యవస్థ లో మార్పులు చేర్పులు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుంది. వ్యవస్థ పేరును మార్చే యోచనలో ప్రభుత్వం ఉంది. గ్రామ వాలంటీర్ పేరును గ్రామ సేవక్, వార్డు వాలంటీర్ను వార్డ్ సేవక్ గా మార్చాలని ప్రభుత్వం అనుకుంటుంది.

# మైఫీల్ హెూటల్స్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు..

## - సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

## - మా బ్రాండ్ వాడుకుని మైఫీల్ పేరు పై కొత్త హెూటల్స్ పుట్టుకొస్తున్నాయి..

## - మైఫీల్ హెూటల్స్ ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న కొత్త హెూటల్స్ పై చర్యలు తీసుకుంటాం..

## - నాణ్యత,సూచి,శుభ్రత మా లక్ష్యం




**రాజేంద్రనగర్,తెలంగాణ ముచ్చట్లు :** మా మైఫీల్ హెూటల్స్ పై ఆహార నాణ్యతపై ఇటీవల సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తూ మా వ్యాపారంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మైఫీల్ యజమాన్యం అన్నారు. ఈ సందర్భంగా మైఫీల్ వినియోగదారుల ఉద్దేశించి మాట్లాడారు..మాతో ఎటువంటి తప్పు జరగనప్పటికీ పదేపదే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.దానికి గాను మేము తీవ్ర ఆందోళన చెందుతున్నామన్నారు.కస్టమర్ల భద్రత,విశ్వాసమే మా ప్రధాన ప్రాధాన్యత ఈ విషయాలను పరిష్కరించ డానికి నిర్ణయాత్మక, రాజీలేని చర్యలు తీసుకుంటు న్నాని తెలిపారు. ఈ సంఘటనలలో కొన్ని ఉద్దేశపూర్వక విధ్వంసక చర్యలకు సంబంధించిన అవకాశాలను మేము పరిశీలిస్తున్నామని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అదనంగా,కొన్ని సందర్భాల్లో మైఫీల్ అనే పేరును ఉపయోగించే ఇతర బ్రాండ్లు ఉంటాయని, మేము ఈ గందరగోళాన్ని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.మీ నమ్మకాన్ని కాపాడుకోవడానికి నాణ్యత పట్ల మా నిబద్ధతను నిలబెట్టడానికి,మేము వీటితో సహా కఠినమైన కొత్త ప్రోటోకాల్లను అమలు చేస్తున్నామన్నారు.

**కస్టమర్ ఫీడ్బ్యాక్ ఛానెల్లు:** కస్టమర్ ఫీడ్బ్యాక్,ఆందోళనల కోసం మేము %స్తరీఅవఝుఅఎవఏఎవష్టటఅశ్రీఎఅతీఝఅఱ.ఎశీఎ% అనే ప్రత్యేక ఇమెయిల్ చిరునామాను ఏర్పాటు చేశామని తెలిపారు.మేము ప్రతి సందేశానికి ప్రత్యుత్తరం ఇవ్వలేకపోవచ్చు..అయితే ప్రతి ప్రతిస్పందనను చదివి,పరిగణించబడుతుందని హామీ ఇచ్చారు.

**థర్డ్-పార్టీ ఆడిట్లు:**

స్వతంత్ర నిపుణులు హామీ ఇవ్వడానికి మా పద్ధతులను కఠినంగా తనిఖీ చేస్తారు.. పారదర్శకత,జవాబుదారీతనం..

**సిబ్బంది శిక్షణ,అభివృద్ధి:**

నాణ్యత,భద్రత అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడానికి మేము మా సిబ్బందికి విస్తృతమైన ఇంటెన్సివ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే మా సంకల్పంలో మేము అస్థిరంగా ఉన్నామని తెలిపారు.అత్యున్నత స్థాయి ఆహార భద్రత, నాణ్యతను నిర్ధారించడం ద్వారా మీరు మాపై ఉంచిన విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి మేము అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు.మా బృందం మొత్తం ఈ మెరుగైన చర్యలకు కట్టుబడి ఉందన్నారు.ఈ మెరుగుదల మార్పు సమయంలో మీ సహనం,అవగాహన,నిరంతర మద్దతు కావాలని మైపిక్ యజమాన్యం కోరారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 28 మందికి రూ.10,000/- చొప్పున రూ.2,80,000/- రూ. జరిమానా విధించిన 13వ ఎం.ఎం. కోర్ట్, అనకాపల్లి




**విశాఖపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** అనకాపల్లి, జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ శ్రీ ఎస్.అప్పలరాజు వారి సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వారు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 28 మంది పట్టుబడ్డారు. వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో బుధవారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.2,80,000/- జరిమానా విధించడం జరిగింది. అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనదారుల పై 21 కేసు నమోదు చేసి, రూ.9,335/- జరిమానా విధించిన అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు. రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు.

# గంజాయి కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ

## గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి: జిల్లా ఎస్పీ




**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** అనకాపల్లి, గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ లో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆంధ్ర ఒడిషా బోర్డర్ మరియు ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దర్యాప్తు అధికారులు గంజాయి కేసులను ప్రత్యేక శ్రద్ధ వహించి నేరాభియోగ పత్రాలను సంబంధిత కోర్టులో నమోదు చేయాలని, కేసులలో పురోగతిపై పి.పి వారితో అనుసంధానంతో సదరు కేసులలో శిక్షలు పడేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ఎస్. అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ కె.వి. సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ జి.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణ్ మూర్తి, గణేష్, కుమారస్వామి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సహాయం



**తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన శావుకు అనసూయ వృధ్యాప్తంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్,శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 (మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు యాదయ్య,శ్రీరామ్, పరంధాములు,రవి,జగన్ తదితరులు పాల్గొన్నారు..

# గంజాయిపై సమాచారం ఇస్తే రూ. 2 లక్షలు నగదు




**విశాఖపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించడానికి తెలంగాణ నార్కోటిక్స్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 100 కిలోల కంటే ఎక్కువ గంజాయి స్మగ్లింగ్ గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. సమాచారం ఇవ్వాలి అనుకున్నవాళ్లు ఈ నంబరుకు ఫోన్ చేయాలి 8712671111.



# ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

## ఎస్ఐ అబ్దుల్ ఖాదర్

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** నియోజక వర్గంలోని మాగనూర్ మండల చౌరస్తాలో ఎస్సై అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు.వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. అలాగే మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.

# మక్తల్ టౌన్ లో సీసీ కెమెరాల మరమ్మత్తులు




**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** మండల కేంద్రంలోని మొత్తం 46 సీసీ కెమెరాలు పనిచేయడం జరుగుతుందని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ పట్టణములో దొంగతనాల నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు వివిధ రకాల షాపుల యజమానులు మరియు కాలనీలలో, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే ఆకతాయిల నుండి అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మక్తల్ లో కొన్ని సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో సీసీ కెమెరాలు మరమ్మత్తులు మరియు సర్వీసింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. కొన్ని నూతన సీసీ కెమెరాలతో పాటు ప్రస్తుతం మక్తల్ టౌన్ లో మొత్తం 46 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ గారు కోరారు.

# వికలాంగులు హక్కుల కోసం మరో పోరాటం

**- వికలాంగులకు ఇచ్చిన 6000 పెంఛన్ హామీ నెరవేర్చాలి**

**- వికలాంగులకు అన్యాయం చేయడం మానుకోవాలి**

**- వికలాంగుల సమస్యను పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం**

**- వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమ్మ చెన్నకేశవులు మాట్లాడుతూ.. వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం, 6000/- వేల ఫించన్ సాధన కోసం, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీల నిర్మాణాలు, గ్రామ స్థాయిలో వికలాంగుల ఉద్యమాన్ని బలోపేతం చేయడం, వారి హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించడం జరిగింది జిల్లా వికలాంగుల విభాగాన్ని సమన్వయం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలను నిర్మించడం కోసం సమన్వయ కమిటీని నియమించి జూలై 05న వికలాంగులకు 6000 వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులకు 4000 పింఛను సాధనకై జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ ముందు మహాధర్నా కార్యక్రమం ఉంటుందని జయప్రదం చేయాలని పిలుపుచ్చారు. జిల్లాలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జులై 7న ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ "కవాతు"గ్రామ గ్రామాన దండోరా జెండా ఆవిష్కరణలు విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ను భాగస్వామ్యం కావాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ శెట్టి వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం కృష్ణయ్య వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు కుశ కుమార్ శెట్టి, వి హెచ్ పి ఎస్ నాయకులు నాగరాజు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అప్పుల ఊబిలో దించిన ప్రధాని మోడీ

## -సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్...




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల కారణంగా దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని. దేశంలో 150 లక్షల కోట్ల రూపాయిల అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని, మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రతి మనిషి పై లక్ష యాభై వేల రూపాయలు ప్రతి ఒక్కరి తలపై అప్పు వేస్తున్నారని ఆరోపించారు. బుధవారం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం అర్బన్ రాజకీయ శిక్షణా తరగతులను శ్రీకాంత్ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు తీవ్రమైన అధిక ధరలు ప్రతి వస్తువుపై జిఎస్టి వేస్తూ రెండు రకాల దోపిడీని ప్రజల నుండి గుంజుకుంటున్నారని. ధరల పెరుగుదల కారణంగా ప్రజల జీవన విధానం క్షీణిస్తుందని 60 శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపంతో ఉన్నారని 80 శాతం మంది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందటం లేదని మరోవైపు కార్పొరేట్ గుత్తా పెట్టుబడుదారుల శక్తుల అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కారుచౌకగా కట్టబెడుతున్నారని 5 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను అమ్మేశారని మరోవైపు 12 లక్షల కోట్ల రూపాయలను పన్ను రాయితీ ఇచ్చి రద్దు చేశారని ఆరోపించారు ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు మరింతగా చేయవలసిన అవసరం వుంది అని తెలిపారు.గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు . దేశంలో మత ఉన్మాదాన్ని పెంచే పనిలో మోడీ ప్రభుత్వం వుంది అని, రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనల పార్టీ శ్రేణులను భాగస్వాములుగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు ఏస్ కే మీరా సాహెబ్ బత్తిని ఉపేంద్ర మండల కార్యదర్శి అర్బన్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీఈవోశ్యామలరావుకుశుభాకాంక్షలు తెలిపిన జానపద వృత్తి కళాకారులు

**తిరుమల తెలంగాణ ముచ్చట్లు :** జానపద వృత్తి కళా కారుల సంఘం,భజన కళాకారుల కమిటీ జాతీయ అధ్యక్షుడు పులిమామిడి యాదగిరి గారు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీ శ్యామల రావు గారిని సాదరంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్తును ఆల్ ప్రాజెక్టులో కలపకుండా స్వతంత్రంగా నడిపే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి %బ%. మునేంద్ర, %జీ%.శ్రీనివాస్, పౌర్ణమి అన్నదాన కమిటీ ఉపాధ్యక్షులు డోలా కృష్ణ గారు, కోశాధికారి రఘు గారు, సహాయకార్యదర్శి సురేంద్ర గారు, ఆఫీస్ కార్యదర్శి %బ%. శ్రీరామ్ గారు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలి

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలనిహెూ ఐఎఫ్ టియు జిల్లా కోశాధికారి కె రాములు డిమాండ్ చేశారు.బుధవారం మక్తల్ లో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధం, ఐఎఫ్ టీయు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో గేట్ ధర్నా కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డోగి అశోక్ అధ్యక్షత వహించగా ఐఎఫ్ టియు జిల్లా కోశాధికారి కె రామలు మాట్లాడుతూ,సబ్బులు చెప్పులు నూనెలు బట్టలు ఇవ్వాలని,వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో జనాభా పెరిగింది మురికి పెరిగింది చెత్త పెరిగిందని తొలగించే కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదని అన్నారు.80 మంది కార్మికులు అవసరం ఉండగా 40 మంది కార్మికులతో ప్రస్తుతం పని చేస్తున్నారని అన్నారు.రెండు సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంబంధించిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు ఇవ్వకుండా కాలం వెల్లదీస్తున్నారన్నారని ఆరోపించారు. సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించినటువంటి నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. వెంటనే కార్మికులకు రావాల్సినటువంటి నూనెలు సబ్బులు బట్టలు చెప్పులు సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు.మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఈశ్వరయ్య, గంగన్న, ఆశన్న,రవి,బండారి బాలు,జి కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్,డి నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 4న విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

## -గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీ పై సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జీతో విచారణ జరివించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించే అధికారం కలిపించాలని పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారాని ఆయన తెలిపారు.ఉన్నంత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టేందుకు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యా సంస్థలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ,ఈ నేపథ్యంలో విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. విద్యా సంస్థ బంద్ లో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు గిరిజన సంఘం కార్యకర్తలు ,తండా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన కోరారు. బంద్ కు విద్యాసంస్థలు, సహకరించాలని, ప్రజలు కూడా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో కోరారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## -రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలం గొల్లగూడెం లో వన మహోత్సవం లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అటవీశాఖచే గొల్లగూడెం లోని అటవీ భూమిలో 33320 మొక్కలు నాటే కార్యక్రమం మంత్రులు చేపట్టారు. అనంతరం అటవీశాఖచే ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించారు. అనంతరం మంత్రులు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొని, వనమహోత్సవం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి మాట్లాడుతూ, మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యంగా పూర్వం వందేళ్లు బ్రతికారంటే దానికి చెట్లే కారణమన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని ఆయన తెలిపారు. పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు. పచ్చదనం లోకి వెళ్తే, ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు. మొక్క నుండి చెట్టుకు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని, అదే చెట్టును నరకాలంటే ఒక్క క్షణం చాలని ఆయన అన్నారు. పచ్చని చెట్లను పెంచితే తప్ప, మనిషికి మనుగడ లేదని మంత్రి అన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి, సంరక్షించాలని, వారు పది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే, వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా ఆశ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అన్ని కులాలు, మతాల సమతుల్యత పాటిస్తూ అభివృద్ధిపథంలో పయనిస్తోందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. ఇండ్లు, అభివృద్ధి పనులకు పెద్ద పెద్ద వృక్షాలు తొలగిస్తున్నామని, చల్లని నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. 1959 లో కేంద్రమంత్రి కెఎం. మున్షి వనమహోత్సవానికి నాంది పలికారని, ఇప్పుడు మనకు వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమమని ఆమె అన్నారు. రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకొని, ప్రతి జిల్లాకు ఒక లక్ష్యం పెట్టినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధం చేశామన్నారు. ప్రతి శాఖకు లక్ష్యం మేరకు మొక్కలు నాటుటకు ఏర్పాట్లు చేశామన్నారు. మొక్కను నాటి, సంరక్షిస్తే జీవితకాలం ఆక్సిజన్ తోపాటు, పండ్లు, ఫలాలు అందిస్తామన్నారు. ఇండ్లలో అడిగిన మొక్కను ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ఇంటిముందు మల్లె, జాజి పూల పందిల్లు ఉండేవని, వాకిట్లో ముగ్గులు వేసేవారని,పండుగ వచ్చిందంటే పల్లెల్లో శోభ వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అన్నారు. మన ఇల్లు ఒక్కటే బాగుంటే సరిపోదని, సమాజం, గ్రామం బాగుండాలని అన్నారు. ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. అంగన్వాడీ, ఆశాలు, అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి, గ్రామ గ్రామాన మొక్కలు నాటాలని అన్నారు. అడవుల్లో ఉన్న కోతులు బయటకు రాకుండా, అడవుల్లోపల ఫలాలను ఇచ్చే మొక్కలు నాటాలని, వీటితో కోతులు బయటకు రాకుండా ఉండడంతో పాటు, గిరిజనులకు లబ్ది చేకూరుతుందని మంత్రి అన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గాలన్నా, పర్యావరణ పరిరక్షణ జరగాలన్న మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని ఆమె అన్నారు. పిల్లలు పెరిగితే ఎంత ఆనందం ఉంటుందో, మొక్కలు పెరిగితే అంతే ఆనందంగా ఉంటుందన్నారు. మొక్కలను కాపాడాలని, సమాజాన్ని, సొసైటీని కాపాడుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతమని, వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని, పంటలు పండక, ఆహార కొరత ఏర్పడుతుందని అన్నారు. మొక్కలు పెంచితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం పిల్లలకు చిన్నతనం నుండే అలవాటు చేయాలన్నారు. వన మహోత్సవం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది ప్రతిఒక్కరి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఏ సందర్భమైనా మొక్క నాటాలన్నారు. వనాలు పెంచాలని, ఉన్న వనాలను కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతున్నట్లు ఆమె అన్నారు. కోనసీమ పచ్చదనానికి ఎంతగా ప్రాముఖ్యత పొందిందో, తెలంగాణా కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలన్నారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు జాతీయపతాకం చేతబూని స్వాగతం పలికారు. ఎన్ సిసి విద్యార్థులు స్వాగతం పలుకగా, కొమ్ముడోలు కళాకారులు నృత్యంతో అలరించారు. పచ్చ పచ్చని పల్లె పాటకు పాఠశాల విద్యార్థినులు వేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం వనమహోత్సవం పై అవగాహనకు చేపట్టిన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ కె. మహేష్, ప్రకృతి కవి జయరాజ్, మట్టా దయానంద్, మువ్వా విజయ్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో భూక్యతండ పాఠశాల





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :** తిరుమలాపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని భూక్యతండ గ్రామం ఎస్టి కాలనీలోని ప్రాథమిక పాఠశాల శిథిలస్థితికి చేరింది. శిథిలస్థితికి చేరిన ఈ పాఠశాల నుంచి ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం 5 సంవత్సరాల క్రితమే శిథిలావస్థకు చేరిందని కాలనీ వాసులు చెప్పారు. ఈ పాఠశాల స్థానంలో నూతన పాఠశాల భవనం నిర్మించాలని కాలనీవాసులు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు పలుమార్లు తెలియజేశారు. అయినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గోడలు, పై కప్పు నెర్రెలు ఈ పాఠశాల గోడలు, శ్లాబు పై కప్పు నెర్రెలిచ్చాయి. అలాగే శ్లాబు పై కప్పు నుంచి అప్పుడప్పుడు పెచ్చులూడి పడుతున్నాయని విద్యార్థులు వారి తలిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పాఠశాల వరండాలో కూడా గోడలు నెర్రెలిచ్చాయి. వర్షాలు కురిస్తే శ్లాబు ఉరుస్తుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఇక పెద్ద వర్షానికి పాఠశాల పడిపోతుందేమోనని వారు ఆందోళనతో ఉన్నట్టు చెప్పారు. ఇక పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరి గోడ కూడా లేదు, అందులో అంగన్వాడీ కేంద్రం నడుస్తోంది. ప్రమాదం జరగక ముందే విద్యా శాఖ ఉన్నతాధికారులు స్పందించి కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల తలిదండ్రులు కోరుతున్నారు. అలాగే నూతన పాఠశాల భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# వాడి పారవేసే "ప్లాస్టిక్"ని నివారించండి పర్యావరణాన్ని రక్షించండి

## -సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదం ఉందని కనుక అందరం కలిసి ప్లాస్టిక్ సంచుల వాడకని నిషేధించడం అని ప్లాస్టిక్ బ్యాగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్ పిలుపునిచ్చారు . ఒకప్పుడు ప్లాస్టిక్ వరం . ఇప్పుడుమాత్రం జీవరాశికి శాపం . ప్లాస్టిక్ కవర్ల వాడకం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది . దాని వల్ల ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయింది . చివరకు అది మానవాళికి ముప్పు కలిగించే వాతావరణ కాలుష్యం కలిగిస్తుంది . ఒక లెక్కప్రకారం ఒక బ్యాగ్ ను మనం 25 నిమిషాలకంటే ఎక్కువ సేపు వాడం . వాడిన తర్వాత పడేస్తాం. అదిచెత్తలోకి చేరుతుంది. కుళ్లిపోయిమట్టిలో కలిసి పోయేందుకు 100 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని అన్నారు . భావితరాల భవిష్యత్తు కోసం కనీసం మనమైన మన వంతు సహకారం అందించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిద్దాం .

# ఎమ్మెల్యే పాడిపై కేసు దుర్మార్గం : హరీస్ రావు విమర్శలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ప్రజల సమస్యలను జడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడమే కౌశిక్ రెడ్డి చేసిన తప్పా.. అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి మూయించడమేనా ప్రజా పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితి. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదు. ప్రతీకార చర్యలను, అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటాం. ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కలిగించిన అభియోగాలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 221, 126(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# నగరంలో హోటళ్లపై కొనసాగిన దాడులు

## పలు హోటళ్లలో కుళ్లిన మాంసం, ఆహారం గుర్తింపు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలి, నానక్‌రామ్ గూడలోని ప్రముఖ రెస్టారెంట్లపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తబలారస రెస్టారెంట్‌లో కల్తీ ఆహార పదార్థాలతో వంటకాలు చేయాడాన్ని గుర్తించారు. ఫ్రిజ్‌లో కుళ్ళిన రొయ్యలు, గడువు ముగిసిన పన్నీర్, పుట్టగొడుగులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నాన్ వెజ్ వంటకాల్లో మోతాదుకు మించి కలర్స్ వేస్తున్నట్లు ధ్రువీకరించారు. కూన మటాటా చైనీస్ రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలతో వంటలు తయారు చేస్తున్నట్లు సోదాల్లో బయటపడింది. అలాగే కిచెన్‌లో అపరిశుభ్రతమైన వాతావరణాన్ని గుర్తించారు. అయితే ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికెట్లు లేకుండానే రెస్టారెంట్ల నిర్వహణ జరుగుతోంది అధికారులు తెలిపారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను ల్యాబ్ పంపించారు. అలాగే పలు రెస్టారెంట్లకు టాస్క్ ఫోర్స్ అధికారులు నోటీసులు ఇచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



# బికినీలో నిన్ను డామినేట్ చేసేవాళ్ళు లేరు రత్తాలు




చిత్రపరిశ్రమలో అందం, టాలెంట్ తో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్న వారిలో లక్ష్మీ రాయ్ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంది. తెలుగులో "కాంచనమాల కేబుల్ టీవీ" అనే సినిమాలో శ్రీకాంత్ సరసన నటించి సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన లక్ష్మీ రాయ్, ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. కానీ, ఆ సినిమా పెద్దగా సక్సెస్ సాధించకపోవడం కారణంగా ఆమెకు తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. తరువాత, రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన "కంచన" సినిమాలో ఆమె చేసిన పాత్రకు మంచి ప్రశంసలు లభించాయి. ఆ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో, ఆమె దక్షిణ భారత సినీ పరిశ్రమలో బిజీబిజీగా మెరిసిపోయింది. సౌత్ పెద్ద సినిమాల్లో తనకంటూ మంచి గుర్తింపు పొందలేకపోయినా, ఐటెం సాంగ్స్ అంటూ చరణ్, పవన్ కళ్యాణ్ వంటి హీరోలతో డ్యాన్స్ చేస్తూ అభిమానులను అలరించింది. "రత్తాలు" అనే పాట ద్వారా ఆమెను అభిమానులు అదే పేరుతో ఆమెను పిలుస్తున్నారు. ఇక లక్ష్మీ రాయ్ సినిమా కెరీర్‌కి వచ్చిన విపరీతమైన క్రేజ్ తో బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టింది. అయితే బాలీవుడ్ లో కూడా కొన్ని డిఫరెంట్ సినిమాలు చేసినా, అక్కడ కూడా ఆశించిన స్థాయి గుర్తింపు అందుకోలేకపోయింది. ఇక అమ్మడు బికినీ పోజులతో తన అందాలతో కుర్రాళ్ళ మనసులను దోచేసింది. సోషల్ మీడియాలో అమ్మడు మంచి ఫ్యాన్ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తాజాగా మరోసారి డిఫరెంట్ బికినీలో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోతో మరింత ట్రెండింగ్ అవుతోంది. పూల్ పక్కన తీసిన ఈ ఫోటోలో, ఆమె స్టైలిష్ గాగుల్స్ తో తన అందాన్ని మరింత హైలెట్ చేయడం విశేషం. ఈ ఫోటో చూస్తే, ఆమె అభిమానుల్లో అభిమానాన్ని పెంచేందుకు మరో మెట్టు ఎక్కిందని చెప్పవచ్చు.

# పూజా.. ఇది మరీ టూమచ్ అబ్బా..!



బుట్ట బొమ్మ పూజా హెగ్డే టాలీవుడ్ పై బెట్టు చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఇన్నాళ్లు ఇక్కడ స్టార్ హీరోయిన్ గా సూపర్ ఫాం కొనసాగించిన అమ్మడు ఒక్కసారిగా సినిమాలు లేక డీలా పడిపోయింది. స్టార్ హీరోలంతా కాదు కాదు స్టార్ డైరెక్టర్స్ అంతా అదేదో ఆమె మీద పగ పట్టినట్టుగా ఆమెను ఎంపిక చేయట్లేదు. మొన్నటిదాకా ఆహా ఓహో అన్న వాళ్లు కాస్త ఇప్పుడు ఆమె కాకుండా వేరే ఆప్షన్ కి వెళ్తున్నారు. తెలుగు నుంచి కచ్చితంగా ఆఫర్స్ వస్తాయని ఇన్నాళ్లు ఎదురుచూసిన పూజాకి ఇక్కడ ఆఫర్లు కష్టమే అన్న మైండ్ సెట్ కి వచ్చింది. ఈ క్రమంలో తన దాకా వచ్చిన స్పెషల్ సాంగ్ ఆఫర్ ని కాదన్నదని టాక్. రాక రాక వచ్చిన అవకాశం కాస్త అమ్మడు నో నాట్ ఓకే అనేసరికి అది కూడా వెళ్లిపోయింది. రాధే శ్యాం తర్వాత పూజా టాలీవుడ్ ఫేట్ మారిపోయింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో సినిమా ఆ సినిమా తర్వాత పూజా ని అందుకోవడం కష్టమని భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ఆ సినిమా తర్వాత అమ్మడికి సరైన ఛాన్సులు రాకుండాపోయాయి.మహేష్ గుంటూరు కారం సినిమాలో అమ్మడు చేయాల్సి ఉన్నా సినిమాకు ఇచ్చిన డేట్స్ లో పూర్తి చేయలేకపోయారు. ఇంకా ఎక్కువ డేట్స్ అడిగితే వేరే సినిమాకు కమిట్ మెంట్ ఇవ్వడం వల్ల ఆ ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అవ్వాల్సి వచ్చింది. ఆ తర్వాత పూజాపేరు కూడా టాలీవుడ్‌లో వినిపించలేదు. అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా ఫిక్స్ అని అనుకుంటే ఆ సినిమానే పక్కన పెట్టేశారు. నాగ చైతన్య కార్తీక్ దండు కాంబో సినిమాలో పూజా పేరు వినిపిస్తుంది. ఒకవేళ ఆ ఛాన్స్ కూడా మిస్ అయితే మాత్రం అమ్మడిని తెలుగు ఆడియన్స్ మర్చిపోయే ఛాన్స్ ఉంటుంది. మొన్నటిదాకా తన ఫైషోతో యూత్ ఆడియన్స్ ని అలరించిన పూజా హెగ్డే ఇప్పుడు ఎంత రెచ్చిపోదామని అనుకుంటున్నా ఆఫర్లు మాత్రం రావట్లేదు. ఐతే టాలీవుడ్ ఛాన్స్ ఇవ్వకపోయినా తమిళ్ లో సూర్య హీరోగా ఒక ప్రాజెక్ట్ ఓకే చేసింది పూజా హెగ్డే. ఆ సినిమాతో అయినా అమ్మడు మళ్లీ సౌత్ లో ఫాం లోకి వస్తుందేమో చూడాలి.

# విజయ్ దేవరకొండ.. దేనికదే డిఫరెంట్!



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నుంచి చివరిగా వచ్చిన ఫ్యామిలీ స్టార్ మూవీ డిజాస్టర్ అయ్యింది. ఓ విధంగా చెప్పాలంటే విజయ్ కి టాక్సీవాలా మూవీ తర్వాత ఇప్పటి వరకు బ్లాక్ బస్టర్ హిట్ పడలేదు. శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన ఖుషి ఏవరేజ్ టాక్ తో గట్టెక్కింది. సినిమాల పరంగా ఆశించిన స్థాయిలో సక్సెస్ లేకపోయిన విజయ్ స్టార్ ఇమేజ్ మాత్రం తగ్గలేదని చెప్పాలి. ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ తర్వాత కూడా దిల్ రాజు విజయ్ దేవరకొండతో మరో సినిమా కన్ఫర్మ్ చేశారు. ప్రస్తుతం సితార ఎంటర్టైన్మెంట్స్ లో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో %ఎఱ%12 మూవీ షూటింగ్ జరుగుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా చిత్రంగా ఈ సినిమా రెడీ అవుతోంది. మూవీలో విజయ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ మూవీ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంట. ఇది సెట్ మీద ఉండగానే దిల్ రాజు బ్యానర్ లో రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ మరో మూవీ ఎనౌన్స్ అయ్యింది. ఈ మూవీ కూడా పాన్ ఇండియా రేంజ్ లోనే తెరకెక్కనుందంట. అలాగే యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో రెడీ కాబోతున్న ఈ సినిమా గోదావరి నేపథ్యంలో ఉంటుందంట. విజయ్ దేవరకొండ క్యారెక్టర్ కి కూడా గోదావరి యాసలోనే సంభాషణలు ఉంటాయంట. అలాగే టాక్సీవాలా తర్వాత మరోసారి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ జతకట్టబోతున్నాడు. ఈ మూవీ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో హిస్టారికల్ ఎలిమెంట్స్ తో ఉండబోతోందంట. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రంలో ఉండనున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన హీరోయిన్ గా ఖరారైందని తెలుస్తోంది. మూవీలో విజయ్ రాయలసీమ స్లాంగ్ లోనే మాట్లాడబోతున్నాడంట. రవి కిరణ్ కోలా, రాహుల్ సాంకృత్యాన్ ఇద్దరు విజయ్ ని సరికొత్త పాత్రలలోనే తమ సినిమాలలో చూపించబోతున్నారనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు విజయ్ ని మేగ్జిమమ్ సోషల్ కాన్సెప్ట్ లలోనే ప్రెజెంట్ జెనరేషన్ కథలలోని చూసారు. నెక్స్ట్ రాబోయే మూడు పాన్ ఇండియా సినిమాలు కూడా పీరియాడిక్ జోనర్ లోనే ఉండబోతున్నాయి. ఈ సినిమాలు క్లిక్ అయితే విజయ్ దేవరకొండ ఫేమ్ అమాంతం పెరిగిపోతుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎంత మంది ఎన్ని విధాలుగా ట్రోల్ చేసిన విజయ్ తన సినిమాల ద్వారానే సమాధానం చెప్పబోతున్నాడని ఫ్యాన్స్ అంటున్నారు. తాజాగా కల్కి 2898ఏడీ సినిమాలో అర్జునుడి పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించారు. ఈ పాత్ర ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యింది.

# దిశా పాప దశ తిరిగినట్టేనా?



‘లోఫర్’ సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా పరిచయమైంది అందాల ముద్దుగుమ్మ దిశా పటానీ. 2015లో పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవ్వడంతో, తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో బాలీవుడ్ కు చెక్కేసింది. హిందీ సినిమాలపై దృష్టి పెట్టిన ఈ బ్యూటీ.. అక్కడ పలు క్రేజీ చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంది. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో క్రేజీ హీరోయిన్ గా మారలేకపోయింది. హిందీలో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కు జోడీగా నటించిన ‘ఎంఎస్ ధోని - అన్ టోల్డ్ స్టోరీ’ సినిమా దిశా పటానీకి ఫస్ట్ సక్సెస్ రుచి చూపించింది. ఆ వెంటనే ‘కుంపు యోగా’ అనే చైనీస్ సినిమాలో జాకీ చాన్ తో స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ దక్కించుకుంది. ‘బాఘీ 2’ హిట్టయినా.. ‘మలంగ్’, ‘రాధే’, ‘ఏక్ విలన్ రిటర్న్స్’ లాంటి చిత్రాలు అమ్మడిని నిరాశ పరిచాయి. మధ్యలో కొన్ని స్పెషల్ సాంగ్స్, గెస్ట్ రోల్స్ చేసినా లాభం లేకుండా పోయింది. చివరగా దిశా దశ మార్చేస్తుందని ఆశలు పెట్టుకున్న ‘యోధ’ సినిమా గట్టి దెబ్బకొట్టింది. ఇలా బ్యాక్ టూ బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో, ఇక హాట్ బ్యూటీ కెరీర్ కష్టమే అనుకున్నారంతా. అలాంటి టైంలోనే ‘కల్కి 2898 %ూణ%’ సినిమాలో రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ అందుకుంది దిశా పటానీ. దాదాపు 9 ఏళ్ల తర్వాత తెలుగులో చేసిన రీఎంట్రీ ప్రాజెక్ట్ ఇది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫాంటసీ మూవీ, బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. భారీ వసూళ్లతో బాక్సాఫీసు దగ్గర రికార్డులు తిరగరాస్తోంది. దీంతో దిశా మరోసారి వార్తల్లో నిలిచింది. ‘కల్కి’ చిత్రంలో ప్రభాస్ ప్రేయసిగా రాక్సీ పాత్రలో నటించిన దిశా పటాని. ఆమె పాత్రకు పెద్దగా స్కోప్ లేకపోయినప్పటికీ, ఉన్నంతలోనే తన ఉనికిని చాటుకుంది. స్క్రీన్ మీద ఎంతో అందంగా కనిపించి సైన్స్ ఫిక్షన్ మూవీకి కూసింత గ్లామర్ అద్దింది. ప్రభాస్ తో కలిసి చేసిన రొమాంటిక్ యాక్షన్ సీన్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. ‘టా టక్కర’ సాంగ్ లో కాంప్లెక్స్ లో అందాలు ఆరబోసి టాలీవుడ్ జనాల దృష్టిలో పడింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com